క్లుప్తంగా

నేడు నాంచారమ్మ తల్లి తిరునాళ్ల

కొల్లూరు : నాంచారమ్మ తల్లి తిరునాళ్ల ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ నిర్వాహక కమిటీ ఏర్పాట్లలో నిమగ్నమయ్యింది. మండలంలోని పెసర్లంకలో గురువారం జరగనున్న తిరునాళ్లను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరునాళ్లలో భక్తులకు అసౌకర్యం ఏర్పడకుండా ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయించడంతోపాటు ఆలయం చుట్టూ వాహనాలు, పశువులు ప్రదక్షిణాలు చేసేందుకు వీలుగా మార్గం ఏర్పాటు చేశారు. నాంచారమ్మ తల్లి ఆలయం చెంతనే ఉన్న శివాలయం ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్



చెరుకుపల్లి: రానున్న వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో ఎక్కడా తాగు నీటి సమస్య లేకుండా అధికారులు ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా మండలంలో గత సమావేశం నుంచి ఈ సమావేశం వరకు జరిగిన పలు అభివృద్ధి పనుల గురించి శాఖల వారీగా అధికారులను విడివిడిగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం 2025–26 సంవత్సరానికి మండల అభివృద్ధి ప్రణాళికపై చర్చించి ఆమోదించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షేక్ మహబుబ్ సభాని, ఈఓపీఆర్డీ కేజీఏ శ్రీనివాసన్, మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

26న బార్ అసోసియేషన్ ఎన్నికలు

రేపల్లె రూరల్: బార్ అసోసియేషన్ ఎన్నికలను ఈ నెల 26వ తేదీన బార్ అసోసియేషన్ హాలులో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 సంవత్సరానికి నూతన కమిటీ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, లైబ్రేరీ సెక్రటరీ, కోశాధికారి, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి, మహిళా ప్రతినిధి, కార్యనిర్వాహక సభ్యులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 17, 18 తేదీల్లో సాయంత్రం 4.30 గంటల వరకు నామినేషన్‌ల స్వీకరణ, 19న నామినేషన్‌ల పరిశీలన, ఉపసంహరణ, 26వ తేదీ బుధవారం ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఎన్నికలు నిర్వహించటం, అదేరోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు, గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించటం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి ఉన్న కార్యవర్గ సభ్యులు ఎన్నికల్లో పోటీ చేయవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలకై బార్ అసోసియేషన్ హాలులో సంప్రదించాలని కోరారు.

తిరుపతమ్మ తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తి

కొల్లూరు : తిరుపతమ్మ తిరునాళ్ల మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని దోనేపూడిలోని తిరుపతమ్మ ఆలయంలో గురువారం తిరునాళ్ల జరగనుండటంతో ఆలయం వద్ద బుధవారం ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేయడంతోపాటు భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఆలయం వెనుక భాగంలో భక్తులు పొంగళ్లు తయారు చేసుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ఎండలు మండుతుండటంతో భక్తులు ఎండ దెబ్బకు గురవకుండా పొంగళ్లు, ఇతర వంటకాలు చేసుకునే ప్రాంతంలో టెంట్లు ఏర్పాటు చేశారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



పెదపులివర్రు(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం పెదపులివర్రులో కొలువైన శ్రీ భూ–నీళా సమేత వరదరాజస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి స్వామి వారి కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నిత్య హోమం, బలిహరణ నిర్వహించారు. పూజా ,కార్యక్రమాలను అర్చకులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. రాత్రి గరుడోత్సవం జరిగింది. శుక్రవారం రథోత్సవం జరుగుతుంది. కార్యక్రమాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఇ.సాంబశివరావు పర్యవేక్షించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి



భట్టిప్రోలు నుంచి బాపట్ల బైక్ ర్యాలీగా వెళుతున్న వరికూటి అశోక్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు



డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో యువత పోరుకు తరలిన పార్టీ శ్రేణులు, విద్యార్థులు

- వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబు
- భారీగా తరలివచ్చిన యువత

వేమూరు: కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని పార్టీ అధికార ప్రతినిధి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు బుధవారం వేమూరు నియోజకవర్గంలోని భట్టిప్రోలు మండలం నుంచి బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీతో వెళ్లారు. వేమూరు నియోజకవర్గంలోని వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు, అమర్తలూరు, చుండూరు మండలాల నుంచి యువత అధిక సంఖ్యలో కదలి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు వైఎస్సార్‌సీపీ పోరాటాలు చేయడం జరుగుతుందని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దాది సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు, పడమట శ్రీనివాసరరావు, హేమచంద్ర శ్రీనివాసరెడ్డి, అనవరపు రఘురామిరెడ్డి, ఎంపీపీ దావూలూరు లలితకుమారి, నియోజకవర్గ పార్టీ నాయకులు గుర్రం మురళీ, కరేటి నాగరాజు, పోతర్లంక సురేష్, బాలిగ శివన్నారాయణ, పఠాన్ అలీఖాన్, ముల్పూరు మోజేస్, తెనాలి పవన్ కుమార్, బొల్లెదు ప్రతాప్ కుమార్, పసుపులేటి శివరామ ప్రసాద్ తలతోటి సందీప్, దివి వెంకటేశ్వరరావు, బెజవాడ వెంకట శంకరరావు, మాచర్ల రామకృష్ణ, నూతక్కి నాంచారయ్య గుంటూర పవన్, బి.చిన్న సుబ్బారావు, తేనేషా బాబు, కూచిపూడి బుజ్జి బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యువతకు కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుంది
వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ గణేష్

చెరుకుపల్లి: కూటమి పాలనలో పేద విద్యార్థులు, యువత, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై వైఎస్సార్‌సీపీ ఎన్ని ఉద్యమాలైనా నిరసన కార్యక్రమాలయినా చేస్తుందని వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించే కార్యక్రమానికి రేపల్లె నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు నిరుద్యోగ యువకులు పెద్ద సంఖ్యలో డాక్టర్ ఈవూరు గణేష క్యాంపు కార్యాలయం నుంచి బాపట్ల ర్యాలీగా తరలి వెళ్ళే కార్యక్రమాన్ని డాక్టర్ గణేష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కూడా ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని అమలు చేసి విద్యార్థులకు అండగా నిలిచారని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యా వ్యవస్థనే నీరు కారుస్తూ పేద విద్యార్థుల ఉన్నత చదువులను కూటమి నాయకులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిద్రలేచి పేద విద్యార్థుల బకాయిలను చెల్లించకుంటే విద్యార్థుల పక్షాన ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. యువత పోరు కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి డాక్టర్ గణేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలిథిన్ భూతాన్ని సమూలంగా నిర్మూలించాలి

మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు



మాట్లాడుతున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు

రేపల్లె రూరల్: పర్యావరణానికి హాని కలిగించే పాలిథిన్ భూతాన్ని ప్రతి ఒక్కరూ నివారించాలని, పర్యావరణ హితకారకాలైన గుడ్డ సంచులు, జూట్ బ్యాగ్‌లు మాత్రమే వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు అన్నారు. పాలిథిన్ నివారణపై పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సభ్యులు, ఆర్‌పీలతో బుధవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నిత్యావసర వస్తువులు గానీ, ఇతర వస్తువులు గానీ కొనుగోలు చేసే సమయంలో పాలిథిన్ వినియోగం ఎక్కువగా ఉంటోందన్నారు. పాలిథిన్ స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని చెప్పారు. ఆయా అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచాల్సిన బాధ్యత సచివాలయ, మెప్మా, ఆర్‌పీలపై ఉందన్నారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు మాట్లాడుతూ హోటళ్ళు, మాంసం, చేపల విక్రయదారులు క్యారీ బ్యాగ్‌లకు బదులు స్టీల్ బాక్స్‌లను వినియోగించాలన్నారు. హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు క్యారీ బ్యాగ్‌లు పూర్తిగా నిషేధించి అధికారులకు సహకరించాలని కోరారు. పాలిథిన్ నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. త్వరలో పట్టణంలోని దుకాణాలలో పాలిథిన్ నివారణకై స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించబడునని, పాలిథిన్ కవర్లను వినియోగించే వారిపై అపరాధ రుసుము విధించటం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం అరుణకుమారి, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు. పాలిథిన్ వినియోగంతో కలిగే అనార్థాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పట్టణంలోని ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు బ్యాన్ ఆన్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ టీసీ రవిచంద్రకుమార్ పాల్గొని ప్లాస్టిక్ వినియోగంతో కలి గే అనార్థాలను వివరించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. అధ్యాపకులు బాల గురవయ్య, స్వచ్ఛాంద నోడల్ ఆఫీసర్ ఎం.దాసు, బుజ్జిబాబు పాల్గొన్నారు.

గౌరిగపూడిలో పునః ప్రతిష్టా మహోత్సవం ప్రారంభం



గౌరిగపూడి(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం గౌరిగపూడిలో ప్రసిద్ధి గాంచిన గ్రామ దేవత దేశమ్మతల్లి దివ్య ఆశీస్సులతో భ్రమరి దుర్గాదేవి సమేత నాగేశ్వర స్వామి దేవస్థానం జీవధ్వజ విమాన గోపుర శిఖర సహిత పునః ప్రతిష్టా మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళ వాయిద్యాలతో వేద స్వస్తి పూర్వకంగా గ్రామ దేవత దేశమ్మ తల్లి ఆలయానికి విచ్చేశారు. ప్రథమ పూజలు నిర్వహించి స్వామి వారి ఆలయ ప్రదక్షిణం చేసి గో, గణపతి పూజ, పుణ్యాహవచనం, షోడశ మాతృక పూజనం, సప్తఘృత మాతృకా పుజనం, సప్తస్థల మాతృకాపూజనం, పంచగవ్య ప్రాశనం, ఋత్విక్‌వరణం, దీక్ష ధారణం, యాగశాల సంస్కారం, అఖండ స్థాపన కార్యక్రమాలు జరిగాయి. అత్యంత వైభవంగా నాగేశ్వర స్వామి వారి ఆలయ పునః ప్రతిష్ట ప్రారంభమైంది. 11 మంది దంపతులు అభయ దాతలుగా ఫణికుమార్ ఆధ్వర్యంలో పూర్వ గ్రామ కరణం, పులిగడ్డ వంశస్తుల సహాయ సహకారాలతో బ్రహ్మశ్రీ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో ఆచార్య అర్చక పర్యవేక్షణలో ప్రారంభమయ్యాయి. సర్పంచ్ గరిగపాటి మల్లికావెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు ఆమంచి సృజన్‌కుమార్, కార్యనిర్వహణాధికారి పాపని రాజేశ్వరరావు, ఆలయ అభివృద్ధి కమిటీ కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు.

బడుగు బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీ అండ

- పార్టీ అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబు
- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

వేమూరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి 15 సంవత్సరాలు అయిందని పార్టీ అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. భట్టిప్రోలు మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఆవిష్కరించారు. దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దావులూరి లలితకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కె.రమేష్, సిరాజుద్దీన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదవాని మనస్సు గెలిచిన జననేత జగనన్న

రేపల్లె రూరల్: పేదవాని మనస్సు గెలిచి చరిత్ర పుటల్లో నిలిచిపోయిన వ్యక్తి జననేత జగనన్న అని వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బస్టాండ్ సెంటరులోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. పేదరిక నిర్మూనే లక్ష్యంగా, పేదవారికి ఆర్థిక పరిపుష్టి కల్పించే దిశగా మాజీ సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేశారన్నారు. తండ్రి ఆశయాలను ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కూటమి నేతల దురాగతాలను జగన్‌మోహన్‌రెడ్డి తప్పక ఎండగడతారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి గెలుపొంది రాష్ట్రానికి సుపరిపాలన అందిస్తారని అన్నారు. తొలుత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ శ్రీనివాసరావు, నాయకులు చిమటా బాలాజీ, చిత్రాల ఓబేదు, కనపర్తి రవి కిరణ్, శేషు, రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో...

నగరం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వరికూటి అశోక్‌బాబు

కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల కన్వీనర్ ఇంకోల్లు రామకృష్ణ చెప్పారు. మండలంలోని పెదపల్లిలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధన కోసమే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించినట్లు తెలిపారు. తొలుత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్.కోటేశ్వరరావు, బీసీ సెల్, యువత, రైతు, వికలాంగుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు పాగోలు వెంకటేశ్వరావు, కొండలరెడ్డి, శ్రీనివాసరావు, బాలకృష్ణ, నగరం ఎంపీటీసీ ఉప్పాల వెంకటేశ్వరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సాయిరామ్, సుబ్బారెడ్డి, గోపి, రాము, ఏసుపాదం, ఖాదర్‌ఖాన్, శ్రీనివాసరెడ్డి, ఏడుకొండలరెడ్డి పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్‌సీపీ

కర్లపాలెం: పేదల అభ్యున్నతి కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని స్థాపించారని ఆపార్టీ కర్లపాలెం మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు చెప్పారు. కర్లపాలెం ఐలాండ్ సెంటర్లోని వైఎస్సార్ కూరగాయల మార్కెట్ వద్ద బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్‌సీపీ నాయకులు మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యల్లావుల ఏడుకొండలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని చెప్పారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, ఏఎంసీ మాజీ చైర్మన్ దొంతిబోయిన సీతా రామిరెడ్డి, వైస్ ఎంపీపీ పందరబోయిన సుబ్బారావు, నాయకులు అట్ల నాగేశ్వరరెడ్డి, మల్లెల ఆదాము, నాదెండ్ల భానుప్రసాద్, దేవరకొండ అంకమ్మ, చిక్కాల సాగర్, బెనర్జి, డి.శివారెడ్డి, కంకిపాటి నాగరాజు, ఎస్.వెంకట్వేరరెడ్డి, షంషీర్ మనోహర్, ధర్మేంద్ర, వెంకటరమణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెంలో...

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు వైఎస్సార్‌సీపీని జగనన్న స్థాపించారని వైఎస్సార్‌సీపీ పీవీపాలెం మండల అధ్యక్షుడు ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి చెప్పారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లీలా శ్రీనివాసరెడ్డి, చోడిపాలెం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చుండూరులో...

చుండూరు(వేమూరు): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్సార్‌సీపీ స్థాపించి 15 సంవత్సరాలు అయిందని మాజీ జెడ్పీటీసీ గాదె శివరామకృష్ణ రెడ్డి తెలిపారు. చుండూరు మండలంలోని వలివేరు గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందిపాటి ఏసు, ఎంపీటీసీ అమర్తలూరు ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ దాట్ల మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ పందిపాటి వెంకయ్య, ఉప సర్పంచ్ విప్పల వెంకట రామి రెడ్డి, చిడేపూడి సాంబిరెడ్డి, బూదటి సాంబయ్య, తమ్మా రవీంద్ర రెడ్డి, అరమళ్ల వంశీకృష్ణ రెడ్డి, చిడేపూడి దేవేంద్ర రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రేపల్లెలో కేక్ కట్‌చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



నగరం మండలం పెదపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ, నాయకులు



చోడిపాలెంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ పివిపాలెం మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

రాష్ట్రంలో ఏకైక పేదల పార్టీ వైఎస్సార్‌సీపీ

రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్



పార్టీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న డాక్టర్ ఈవూరి గణేష్

చెరుకుపల్లి: రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో ఆదర్శమైన సంక్షేమ పాలన కొనసాగిందని వైఎస్సార్‌సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం డాక్టర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతం క్యాంపు కార్యాలయ ఆవరణలో నియోకవర్గంలోని పలువురు నాయకులతో కలసి కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్ రెడ్డి మరణానంతరం నాడు రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ స్థాపించి ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారని అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నవరత్నాల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. 2024 ఎన్నిల్లో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నెరవేర్చకుండా అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలలకే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిన ప్రభుత్వం దేశ చరిత్రలో చంద్రబాబు పాలనే అని విమర్శించారు. రానున్న రోజుల్లో జగనన్న పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చెరుకుపల్లి మండల అధ్యక్షుడు మత్తి దివాకర రత్నప్రసాద్, మండల కన్వీనర్లు దుండి వెంకట రామిరెడ్డి, ఐ.రామకృష్ణ, నాయకులు కాటూరు శివ, చిమటా బాలాజీ, చిత్రాల ఓబేద్, ఉమారాణి, అమూల్య, ఉల్లంగుంట శ్రీరామమూర్తి, ఏమినేని సుబ్బారావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సామూహిక హారతుల్లో భక్తులు పాల్గొనాలి

జిల్లా దేవాలయాల ప్రముఖ్ సత్యనారాయణ

రేపల్లె రూరల్: ఫాల్గుణ పౌర్ణమిని పురస్కరించుకుని సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని దేవాలయాల్లో సామూహిక హారతులిస్తున్నట్లు జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ చెప్పారు. పట్టణంలోని 1వ వార్డు రామాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిని హోలికా పౌర్ణమి, దహన పౌర్ణమి అంటారని తెలిపారు. రాక్షస సంహారానికి గుర్తుగా చెడుపై మంచి విజయం సాధించటానికి చిహ్నంగా హోలీ పండుగను నిర్వహించుకోవటం జరుగుతుందన్నారు. హోలీ రోజున ఆలయాల్లో నిర్వహించే సామూహిక హారతుల్లో భక్తులు అధికంగా పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, సభ్యులు పడమట వెంకటేశ్వరరావు, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ సమావేశం

భట్టిప్రోలు: విజన్ బిల్డింగ్‌పై మండల సమాఖ్య కార్యనిర్వహణ సభ్యులకు బుధవారం 2వ రోజు భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశపు ఆవరణలో అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి అధ్యక్షతన శిక్షణ సమావేశం జరిగింది. ఏపీఎం జి.శ్రీమన్నారాయణ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని సంఘంలోని అధ్యక్షులు, సీసీలు హనోకు, రజని, నరేంద్ర, అకౌంటెంట్ బి.శిరీష, వీవోఏలు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

కర్లపాలెం: సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. బీసీ వార్షిక ప్రణాళికలో భాగంగా 2024–25 సంవత్సరానికి సంబంధించి బీసీ, కాపు ఈడబ్ల్యూఎస్ ఉప కులాలైన కమ్మ, రెడ్డి, క్షత్రియ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ వర్గాలకు చెందిన పేదలకు స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన మినీ డైరీ, గొర్రెల పెంపకం, ఆటోరిక్షా, చిన్న పరిశ్రమల వంటి పథకాలకు జనరిక్ మందుల షాపు లాంటివి ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ బ్యాంకు లోనుతో ఇవ్వనున్నందున ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఉచిత టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈడబ్ల్యూఎస్‌లో రెడ్డి–73,కమ్మ–2, ఆర్యవైశ్య–3, బ్రాహ్మణ–1, కాపు–4, బీసీఏ–2, బీసీబి–6, బీసీడి–13, బీసీఈ–6 కుట్టు శిక్షణకు 18 నుంచి 50 ఏళ్ల లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆదరణ–3లో చేతి వృత్తులను ప్రోత్సహించేందుకు మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 13వ తేదీన ఉదయం 11 గంటలకు కులవృత్తి సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశామని కుల వృత్తి సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఎంపీడీవో తెలిపారు.

చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన

భట్టిప్రోలు: రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేత రంగానికి తీవ్ర అన్యాయానికి నిరసిస్తూ ఈ నెల 17న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహాయక కార్యదర్శి జి.బాలాజి తెలిపారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇస్తామని, చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని తొలగిస్తామని, ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కె.రామకోటేశ్వరరావు, కె.వీరమోహన్‌రావు, ఏఐటీయూసీ నాయకులు బి.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.